# ఓ నారీ! నీకు జోహార్లు

కళ్ళజోడు ఆ గదిలో మరిచిపోకపోతే, నన్ను జయించిన బలహీనతను తిరిగి జయించలేక పోయేవాడిని. స్త్రీని ఒక బానిసగా మార్చిన పురుషుడొక అహంకార, స్వార్థగుణాలతో చేసిన ''సుగర్ కోటెడ్ పాయిజన్ పిల్'' అనే నగ్నసత్యాన్ని తెలుసుకునే అవకాశం పోయేది.



* * * * *

అందరు మగాళ్లూ అలాంటివాళ్లు కాదని మీరు వాదించవచ్చు. అయినా నేను ఒప్పుకోను. స్త్రీ తన అహంకారాన్ని దెబ్బతీయనంతవరకు అతను మంచివాడే. అలా జరిగితే అతనిలోని సాడిజం, స్వార్థం మేల్కొంటాయి. 'ధర్మశాస్త్రం' స్త్రీకి వ్యతిరేకంగా వ్రాయబడినదందుకే.

శ్రీమతి ప్రసవానికి పుట్టింటికి వెళ్లినప్పటి నుండీ సాయంత్రాలు నా పాలిటి పెనుభూతాలయినాయి. ఆఫీసు నుండి నేరుగా సినిమాకు వెళ్లడం, ఏ హోటల్లోనో భోజనం చేయడం, ఇల్లు చేరుకొని, నిద్రపట్టక బెడ్‌పై దొర్లడం, సిగరెట్లు అదేపనిగా పీల్చడం నాకు నిత్యకృత్యాలైనాయి. పెళ్లికాని రోజుల్లో నాకు రోజులు నిమిషాల్లా ఇట్టే గడిచిపోయేవి. ఈ విరహ బాధలూ, నిద్ర కరువులూ లేవు.

కొంచెం లోతుగా ఆలోచిస్తే మగాడి వీక్‌నెస్ ఆడదేనేమో ననిపిస్తుంది. ఇది వరకు సాయంత్రం ఇంటికి రాగానే విశాలి చేతిలో కాఫీ కప్పుతో, పెదాలపై కమ్మని నవ్వుతో ప్రత్యక్షమయ్యేది. నీట్‌గా ముస్తాబై, జడలో మల్లెల గుబాళింపుతో వచ్చి నా ప్రక్కన వాలిపోయేది. ఎక్కడ సరిచేద్దామన్నా లోపం కనబడని అంగసౌష్టవం విశాలిది. ఆమె స్పర్శకు నా అలసట క్షణంలో అదృశ్యమయ్యేది. ఇప్పుడవన్నీ తలపోసి బాధపడే కంటే సెలవు పెట్టి వాళ్ల ఊరికి వెళ్లేవాడినే. కాని డిసెంబరు నెల కదా! సెలవులన్నీ అయిపోయాయి. మూణ్నెల్ల వరకూ నాకీ విరహ బాధ తప్పదు. ఒక్కోసారి మనం ఊహించని సంఘటనలు జరుగుతుంటాయి. అలాంటిది మీకు వివరిస్తాను.

ఓ రోజు యథావిధిగా సినిమా చూసి హోటల్లో భోంచేసి, ఇంటికెళదామని బస్‌స్టాప్‌లో నిలుచున్నాను. అప్పటికే చలి ఉధృతమైంది. సిగరెట్‌లో మిగిలిన ఆఖరి దమ్ము పీల్చి దూరంగా విసిరి, యథాలాపంగా ప్రక్కకు చూసి ఉలికిపడ్డాను. ఆ యువతిని సినిమా థియేటర్ వద్దా, హోటల్ వద్దా చూశాను. ఇప్పుడు మళ్లీ కనబడే సరికి ఆశ్చర్యంవేసింది.

యాదృచ్ఛికమైతే ఆమె నాకిన్ని పర్యాయాలు కనిపించడమేమిటి? ఆ బస్‌స్టాప్‌లో ఇంకా నలుగురైదుగురున్నారు. ఒకరి సంగతి ఒకరికి పట్టదు కదా! అంతా అసహనంగా బస్‌కోసం చూస్తున్నారు. ఆ యువతితో ఎవరూ ఉన్నట్టు లేదు. క్రీగంట నా వైపు చూస్తూ చిన్నగా నవ్వుతోంది. అసలు నా ఆలోచన్లో నేనున్నాను

**కనుకుంట్ల నరేంద్ర**

గాని ఆవిడలా ఎంతసేపటి నుండి చూస్తుందో నేను గమనించలేదు. నేను ఏకపత్నీవ్రతుడి ననీ, అసలు నాకలాంటి అలవాట్లు లేవనీ మీకు ముందే వివరించడం మర్చిపోయాను. స్నేహితులంతా బుద్ధిమంతుడనే ముద్రవేశారు కూడా. క్షణం తటపటాయించి ఆమె వైపు చూసాను. ఈసారి నా మొహంలోకి చూస్తూ నవ్వింది. సంగతేమిటో నాకర్థమయ్యేలోగా ఆమె నా వైపు రెండడుగులు వేయడం కూడా జరిగిపోయింది. ఓ క్షణం ఆమెను పరిశీలించాను. గుండ్రని మొహం, చిన్నకళ్ళు, పుష్టిగా పెరిగిన ఎత్తుపల్లాలు, అధునాతనమైన అలంకరణ. ఇలాంటి వాళ్ళ పట్టణాల్లో మామూలేనని నాకు తెలుసు. సాధారణ ప్రజలకు వీళ్ల గురించి ఎలాంటి అనుమానమూ రాదు, ఆ లైనులో వున్న రసికులకు తప్ప. ఆమె మరింత ధైర్యం చేసి ''వాటీజ్ ద టైమ్ ప్లీజ్'' అంది నన్ను ఉద్దేశించి ప్రశ్నిస్తూ.

ఆమె పలకరించే సరికి నా గొంతు తడారిపోయింది.

తడబడుతూ టైము చెప్పాను. ఆమె ముద్దుగా నవ్వింది. నేనూ నవ్వాను. "మీరింతక్రితం వచ్చిన హోటల్‌కు రండి"-నాకు మాత్రమే వినిపించేట్లు అని, వడివడిగా నా ముందు నుండే వెళ్లిపోయింది. నా కాళ్లకు బ్రేకులు పడ్డాయి విశాలి జ్ఞాపకమొచ్చి. జీవితంలో ఎన్నడూ తప్పుచేయలేదని నాకు తెలుసు... ఆమె నాకు దూర మవుతున్నకొద్దీ నాలో సంఘర్షణ పెరగసాగింది. ఇరు వైపులా గమనించి ఎవరూ నన్నుగానీ, ఆమెనుగానీ పట్టించుకోవడం లేదని నిర్ధారించుకొని నెమ్మదిగా ఆమె వెనకే అడుగులువేశాను.

నేను భోజనం చేసిన హోటలు బస్‌స్టాప్ నుండి దగ్గరే వుంటుంది. మూడంతస్థుల భవనమది. పైన లాడ్జింగ్ నడుపుతున్నారు. అక్కడికి చేరే సరికి ఆమె తానున్న రూం నెంబర్ చెప్పి గబగబా మెట్లెక్కి పైకి వెళ్లిపోయింది. ఒక వైపు తప్పు చేస్తున్నానన్న భావన, అర్ధాంగిని మోసం చేస్తున్నానన్న అంతరాత్మ హెచ్చరిక నా కాళ్ళకు బంధం వేస్తున్నా, మరోవైపు ఆమె వెళు తుంటే ఆ వంపులు నా రక్తాన్ని మరిగేస్తున్నాయి. హెల్ ద సెంటిమెంట్స్ అని గొణుక్కుని గబగబా మెట్లెక్కి పైన ఆమె గది చేరుకున్నాను. ఆమె సాద రంగా ఆహ్వానించి, కూర్చోమని తలుపులు మూసి గడియవేసింది.

డబుల్ రూమది. రెండు బెడ్స్ వేసి, గది అధునాత నంగా అలంకరింపబడింది.

"ఏం తీసుకుంటారు?" అందామె.

"నథింగ్ ఎక్సెప్ట్ యూ!" అన్నాను ఆత్రంగా నవ్వుతూ.

ఆమె నవ్వలేదు. నా వైపు నిర్జీవంగా చూసింది. ఆమె ముఖంలో ఇందాకటి కవ్వింపు లేదు. గంభీరంగా వుంది. హఠాత్తుగా ఆమె వదనంలో సీరియస్‌నెస్ చూసి ఆశ్చర్యపోయాను.

"వన్ మినిట్" అంటూ ముందుకు కదిలింది. లైటు ఆర్పేస్తుందనుకున్నాను. కాని ఆమె అలా చేయ లేదు. గబగబా ఒంటిమీది దుస్తులు వదిలేసి నగ్నంగా రివ్వున వచ్చి నన్ను కౌగలించుకుంది. నాలో రక్తం లావాలా ప్రవహించసాగింది.

"మీరు వివాహితులు కదూ!" అంది గుసగుస లాడుతూ.

"అవును" అన్నాను.

"మీకిలాంటివి అలవాటు లేవనుకుంటాను" అంది నా దుస్తులూడదీస్తూ. నేను బదులివ్వకుండా ఆమెను మంచంవైపు లాక్కెళ్లాను. గదిలో లైటు వెలుగుతూనే వుంది. ఫ్యాను గిరగిరా తిరుగుతూనే వుంది. ఆ రాత్రి ఆమెను వదలాలనిపించలేదు. కాని ఆమె నన్ను వెంటనే పొమ్మని రిక్వెస్ట్ చేసింది. ఇక తప్పలేదు. జేబులోంచి ఏభై రూపాయిల నోటు అందివ్వబోయాను. ఆమె నవ్వుతూ తిరస్కరించింది. ఆశ్చర్యపోయాను. ఆమె మొహంలోని భావాలు నా కర్థం కాలేదు. అసంతృప్తిగా బయటికి నడిచాను. తలుపులు వెంటనే మూసివేసింది. గది వదలి మెట్లవైపు నడుస్తూ- అలవాటుగా కళ్లజోడు సవరించుకోబోయాను. అప్పుడు గుర్తొచ్చింది అది గది లోనే మరిచిపోయానని. వెనుదిరిగి ఆమె గదిని సమీ పించి తలుపు తట్టబోయి ఆగిపోయాను. లోపల ఇద్దరి కంఠాలు వినబడుతున్నాయి. ఆమెతోపాటు, ఎవరో మగాడి కంఠమది. నాలో కుతూహలం రేగింది. ప్రక్కనే వున్న కిటికీ తెర తొలగించి, లోపలి దృశ్యం చూసి ఆశ్చర్యపోయాను. మరో పురుషుడి కౌగిట్లో నలిగిపోతోందామె. అంతకు క్రితం జరిగిన సంఘటనకు నా మీద నాకే అసహ్యమేసింది. ఇప్పుడా దృశ్యం చూస్తే ఆమెపై అసహ్యం వేసింది. అక్కడి నుండి కదలబోయి మళ్లీ మాటలు వినిపించి ఆగిపోయాను.

"నిన్ను విసిగించి నేను పాపం చేసుకుంటున్నాను- నన్ను క్షమించు వసూ!" అంటున్నాడతను.

"ఎన్నిసార్లు చెబుతారిలా క్షమాపణలు? భార్యగా మీకు సుఖాన్నివ్వడమే నాక్కావలిసింది... ప్లీజ్ ఎంజాయ్... మీ సుఖమే నా సుఖం..." అంటున్న దామె.

ఆ లాడ్జి పై కప్పు నా తలపై కూలినట్లు ఫీల య్యాను. హృదయాన్ని ఎవరో చేత్తో నలుపుతున్నట్టు బాధపడ్డాను. భర్తకోసం ఆమె ఎంతటి త్యాగానికి పూనుకుందో నాకర్థమయినా, ఆ నిజాన్ని జీర్ణించుకోలేక పోయాను, ఆ గది దాటి నేను పది అడుగుల దూరం కూడా వెళ్లలేదు. ఆమె భర్త బయటి నుంచి వచ్చే అవకాశం లేదు. అతను లోపలే వుండి వుండాలి. అతడు మా ఇరువుర్ని చూడడానికి వీలుగా ఆమె లైటు ఆర్ప లేదని నాకు అర్థమయిపోయింది. ఇక కళ్లజోడు కోసమని వారిని ఆటంకపరచాలనిపించలేదు. వ్యాకుల మైన మనస్సుతో బయటకు నడిచాను. నాకు ఎప్పుడో చదివినట్లు గుర్తు- మగవాళ్లలో అదోరకమైన నపుంస కత్వమని. తన స్వార్థానికి ఆమె శీలాన్ని బలి తీసు కుంటు న్నాడు ... ఆమె ఇష్టాయిష్టాలతో అతనికి పనిలేదు. ఆ షాక్ నుండి నెమ్మదిగా తేరుకుంటూ ఇల్లు చేరాను. టేబుల్‌పై విశాలి ఫోటో నన్ను వెక్కిరించి నట్లు చూస్తోంది. ఆ రాత్రి ఆ యువతి భర్తతో అన్న మాటలు నన్ను నిద్ర పోకుండా చేశాయి... అన్ని త్యాగాలకు అతీతమైన ఆమె త్యాగం నన్ను ఆర్ద్రతలో ముంచివేసింది. ఏ నాడూ మగాడి కర్థంకాని స్త్రీకి నా మనస్సు జోహార్లు అర్పించింది.

## బహుమతి పొందిన కార్టూన్ స్ట్రిప్

